క్లుప్తంగా

చెక్కుల అందజేత

వనస్థలిపురం: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిదని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం మధుయాష్కీగౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు

చాదర్‌ఘాట్: ఈనెల 27న హెలెన్ కెల్లర్ ఉత్సవాలను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎన్‌పీఆర్‌డీ ప్రధాన కార్యదర్శి అడివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల కోసం పోరాడిన హెలెన్ కెల్లర్ ఉత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలకు వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజ తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ గుమ్మడి వెన్నెల హాజరవుతారన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

సైదాబాద్: భవనంపై నుంచి దూకి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సైదాబాద్ లోకాయుక్త కాలనీలోని నయాగరా అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తులో కుటుంబంతో కలిసి నివసించే వేణు గోపాల్ రెడ్డి (48) జువైనల్ శాఖలో విధులు నిర్వహించి వలంటరీ రిటైర్ అయ్యారు. శనివారం సాయంత్రం అపార్ట్‌మెంట్ నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

యువకుడు అదృశ్యం


రాజు

హస్తినాపురం: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సిరోలు గ్రామానికి చెందిన పేరం మల్లయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి రోజువారి కూలి పనిచేస్తూ కమలానగర్‌కాలనీలో నివాసం ఉంటున్నాడు. మద్యానికి బానిసైన మల్లయ్య కుమారుడు పేరం రాజు(22) ఈ నెల 19 రోజు రాత్రి ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి ఎంతకీ రాలేదు. స్నేహితులు, బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో శనివారం తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో ఘటనలో గృహిణి

హయత్‌నగర్: ఆసుపత్రికి వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొహెడ గ్రామానికి చెందిన బైండ్ల కృష్ణ భార్య జ్యోతి (26) సెక్యూరిటీ గార్డుగా పని చేస్తుంది. వారికి కొడుకు, కూతురు ఉన్నారు. శుక్రవారం భర్త ఇంట్లో లేని సమయంలో ఆయనకు ఫోన్ చేసి తనకు మెడ మీద గడ్డ అయిందని తన తల్లితో కలిసి ఆసుపత్రిలో చూయించుకుంటానని చెప్పింది. కాని తల్లితో వెళ్లకుండా ఒంటరిగా వెళ్లి ఎంతకీ ఇంటికి రాలేదు. బంధువులు, స్నేహితులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హష్ ఆయిల్‌తో ఇద్దరి పట్టివేత

శంషాబాద్: హష్ ఆయిల్‌తో ఇద్దరు వ్యక్తులు పట్టుబడిన ఘటన శంషాబాద్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కాపుగడ్డలో ఇద్దరు వ్యక్తుల మధ్య హష్ ఆయిల్ క్రయ విక్రయాలు జరుగుతున్న సమాచారం అందుకున్న పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. కాపుగడ్డలో నివాసముంటున్న కర్రీ సాయి పవన్‌రెడ్డి (23) విశాఖపట్నంకు చెందిన గణేష్ అనే వ్యక్తి ద్వారా హష్ ఆయిల్ తీసుకుని స్థానికంగా విక్రయిస్తున్నాడు. శనివారం సాయంత్రం కూకట్‌పల్లికి చెందిన ప్రణీత్‌తేజ (25) హష్ ఆయిల్ తీసుకుంటుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం

నాగోలు: ఆరోగ్యం పట్ల అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు నవీన్, కల్యాణి సూచించారు. కొత్తపేట డివిజన్ న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్లో శనివారం ఆయుర్వేద న్యాచురోపతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆరోగ్య నియామాలు పాటిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, అరుణ్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరంకి రవి, సెక్రటరీ ప్రభాకర్, అడ్వైజర్ సత్యయ్య, సభ్యులు సుజాత, ఆశిష్‌రావు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.19, వంకాయ రూ.23, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.40, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.28, క్యాబేజీ రూ.17, క్యారెట్ రూ.40, దొండ రూ.23, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.18, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.35, మునగ రూ.70, కందగడ్డ రూ.35, బీట్‌రూట్ రూ.23, కీర రూ.35, బీన్స్ రూ.70, క్యాప్సికమ్ రూ.60. ఈ ధరలు ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

యోగా డే


యోగాలో శిక్షణ ఇస్తున్న ఇస్మాయిల్ గురు


సరూర్‌నగర్ ఇందిరా ప్రియదర్శిని పార్కులో యోగా చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


నాగోలు శ్రీ ఇంద్రప్రస్థ కాలనీలో లయ కాలం శెట్టి ఆధ్వర్యంలో యోగాసనాలు


యోగా వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు పవన్‌కుమార్, రంగ నర్సింహగుప్తా


యోగాసనాల సాధన చేస్తున్న శ్రీత్రివేణి పాఠశాల విద్యార్థులు


సాగర్ రింగ్‌రోడ్డులోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో..



హయత్‌నగర్ కోర్టులో..


చంపాపేట సాయిరాంనగర్ కాలనీలో..


మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంతంలో యోగా చేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ డివిజన్లలో వివిధ విద్యాసంస్థలు, యోగా, ధ్యానకేంద్రాలు, వాకర్స్ అసోసియేషన్స్, ఆధ్యాత్మిక, ధార్మిక కేంద్రాల్లో యోగాసనలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నిత్యం యోగా చేస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. చంచల్‌గూడలోని జైలులో ఐజీ యెర్రంశెట్టి రాజేష్ జైళ్ల శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


ఎన్జీవోస్‌కాలనీలోని రాజీవ్‌గాంధీ పార్కులో..


యోగా సాధన చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి


సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో


ఆటో నగర్‌లోని డీర్ పార్కులో యోగా సమితి, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మోహన్‌నగర్‌లో..

బనకచర్ల ప్రాజెక్టును వెంటనే ఆపాలి


మాట్లాడుతున్న కోదండరాం

నాగోలు: తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు సహించబోరని ప్రాజెక్టు వ్యతిరేకంగా తెలంగాణ జన సమితి పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా ప్లీనరీ సమావేశం శనివారం ఎల్‌బీనగర్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాలనలోనూ రంగారెడ్డి జిల్లా తీవ్ర వివక్షకు గురైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో రంగారెడ్డి జిల్లా కీలక పాత్ర పోషించింది, అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఈ ప్రాంతం నిలిచిందని ఇక్కడి త్యాగాలు ఎప్పటికీ ప్రజలకు స్ఫూర్తిని ఇస్తాయన్నారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో తెలంగాణ జన సమితి ముందుండి పోరాడిందని, జిల్లా ప్రజల హక్కులను నిలబెట్టేందుకు పార్టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ పల్లె వినయ్‌కుమార్, ధర్మార్జున్, బైరి రమేష్, ఆశప్ప, నరసయ్య, లక్ష్మి, హనుమంత్ రెడ్డి, ఆంజనేయులు, దేశపాక శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

- సమావేశం అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కె.వి.రంగారెడ్డిని, రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా దార సత్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి, ఉపాధ్యక్షులుగా ఆర్.కే నాగని, షేక్ ఇమామ్ హుస్సేన్, పగడాల రమణ, జాయింట్ సెక్రటరీలుగా నిరంజన్, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జంగయ్య, లింగయ్య, రమేష్ యాదవ్, పెంటా రెడ్డి ఎన్నికయ్యారు.

స్టీల్ బ్రిడ్జి వివాదంపై డీసీపీకి ఫిర్యాదు

చంచల్‌గూడ: దేవాలయంపై నుంచి వెళ్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించకుండా ఎస్ఆర్‌డీపీ విభాగం పనులు కొసాగిస్తుందని శనివారం సైదాబాద్‌లోని హనుమాన్ దేవాలయ పరిరక్షణ సమితి సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్‌కు ఫిర్యాదు చేసింది. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్ ఆధ్వర్యంలో సమితి నాయకులు డీసీపీని కలిసి పరిస్థితిని వివరించారు. కేవలం దేవాలయం ఎదురుగా ఉన్న 9 అంతస్తుల ప్రైవేటు భవనాన్ని కాపాడేందుకే బ్రిడ్జి అలైన్‌మెంట్ ఉద్దేశపూర్వకంగా దేవాలయం మీదుగా మార్చారని సమితి నాయకులు తెలిపారు. డీసీపీని కలిసిన వారిలో నిరంజన్‌యాదవ్, వినయ్‌కిషోర్ యాదవ్, తంగెళ్ల సుధీర్, కామాటి మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, బండ వెంకట్‌రెడ్డి, వేద, శ్రీనివాస్‌యాదవ్, దయాళున్నారు.


డీసీపీకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నాగోలు: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు అన్నారు. శనివారం నాగోలు డివిజన్ జైపురి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ వరలక్ష్మి అక్షరాలు దిద్దించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంజుల రెడ్డి, పద్మజ రెడ్డి, సరస్వతి, అనంతరెడ్డి, మేరీబ్యూల, గాయత్రి పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి


సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీని సన్మానిస్తున్న పీస్ కమిటీ సభ్యులు

చాదర్‌ఘాట్: శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్ అన్నారు. ఇటీవల డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన అయనను చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధి పీస్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. సన్మానించిన వారిలో జాఫర్ ఇక్బాల్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్, మాజిద్ అలీ, చౌకి రాజేష్, మహ్మద్ సలీం, మహ్మద్ కృషిద్ జానుద్దీన్ ఖురేషి ఉన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారుల బదిలీ

ఎల్‌బీనగర్: హయత్‌నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు బదిలీ అయ్యారు. ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా ఉన్న శాంసన్‌కు అదనంగా హయత్‌నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఇన్‌చార్జి ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. హయత్‌నగర్ సర్కిల్ ఏసీపీగా విజయలక్ష్మి బదిలీపై వచ్చారు. దీంతో శ్యాంసన్ జోనల్ కార్యాలయంలో ఏసీపీగా విధులు నిర్వహించనున్నారు. అదే విధంగా మన్సూరాబాద్ టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అక్బర్ అహ్మద్‌ను శేరిలింగంపల్లి సర్కిల్ యూసుఫ్‌గూడకు బదిలీ చేశారు. కూకట్‌పల్లి సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న సోమేశ్వర్‌ను హయత్‌నగర్ సర్కిల్‌కు బదిలీచేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న 11 డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు శనివారం జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్రచారి, సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా దృష్టి సారించాలన్నారు. ఎల్‌బీనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో శేసరాజు పల్లి శ్రీదేవి, కందుల సుధాకర్, మద్దిలేటి, నాగరాజు, సురేందర్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



హస్తినాపురం: డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని కొనసాగుతున్న పనులను శనివారం ఆమె సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో వరదనీటి సమస్య ఉందని ఆ సమస్య పరిష్కారం కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు. జీహెచ్‌ఎంసీ నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి

మలక్‌పేట: మలక్‌పేట ఏరియా ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా ప్రతినిధి బృందం శనివారం మలక్‌పేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కానింగ్ చేసే డాక్టర్, సరిపడే స్టాఫ్ నర్సులు లేకపోవడం, శానిటేషన్ కాంట్రాక్ట్ సిబ్బందికి 4 నెలలుగా జీతాలు రాకపోవడంతో తదితర సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిని సందర్శించి వారిలో ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మమ్మ, శశికళ, స్వరూప, కవిత ఉన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఐద్వా నాయకులు

26 నుంచి వారాహి దేవి నవరాత్రులు


పోస్టర్ విడుదల చేస్తున్న శ్రీనివాస్

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని కుర్తాళ శ్రీ సిద్ధేశ్వరి పీఠ విభాగం ప్రత్యంగిరా దేవాలయంలో ఈ నెల 26 నుంచి జూలై 4 వరకు వారాహి దేవి నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రులకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 6.30కి విశేష 18 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అర్చనలు, హోమలు, ఉదయం 10.30కు మహిళలతో కుంకుమార్చన, సాయంత్రం 6 గం.లకు పారాయణలు, అర్చనలు, రాత్రి 7.30కు మహా నక్షత్ర హారతుల సేవ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విటల్ శర్మ, మధుసూదన్ రావు, సువర్ణలత, అరుణ, విజయలక్ష్మి, హేమ, వెంకట రమణ, సురేష్ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాలి

చంపాపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే మెరిట్ విద్యార్థులను స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పూర్వ విద్యార్థులు వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పూర్వ విద్యార్థి విజయ్‌కిరణ్ అన్నారు. శనివారం చంపాపేట ప్రాథమిక పాఠశాలలో 1999 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు రవీందర్, మోహన్‌తో కలిసి ప్రస్తుత విద్యార్థులకు 600 నోట్ పుస్తకాలు, డ్రాయింగ్ బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌కిరణ్ మాట్లాడుతూ..విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం వారు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు సురేందర్, వెంకటేష్, పాఠశాల హెచ్‌ఎం వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రజిత, పురేందర్‌రెడ్డి, అజిత, జ్యోతి, వినయ్‌కుమార్, కావ్య, రాజేష్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి సూచించారు. శనివారం డివిజన్ పరిధిలో కుమ్మరిబస్తీ కాలనీలో రూ. 40 లక్షలతో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన సర్కిల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ గోపాలకృష్ణ, రాజు, వాటర్ వర్క్స్ సిబ్బంది రాజు, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్, నాయకులు రాజేష్, అనిల్, పాశం శ్రీశైలం, కళ్యాణ్, భరత్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఎల్‌బీనగర్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ అన్నారు. నాగోలు డివిజన్ పరిధి విశాలాంధ్ర శ్రీనివాసకాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు అటవీశాఖ అధికారిని స్వరూపరాణి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సురేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సూచన మేరకు కాలనీలో హరితహారం చేపట్టినట్లు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు థామస్‌చౌదరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, హార్టికల్చర్ సూపర్‌వైజర్ మానస, కాలనీవాసులు అశోక్ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సోమిరెడ్డి, రాజు, సంజీవరావు పాల్గొన్నారు.